# హైదరాబాద్‌లో క్విట్ ఇండియా ఉద్యమం

క్విట్ ఇండియా ఉద్యమ ప్రభావం – హైదరాబాద్ సంస్థానంలో కూడా కనపడింది. ఈ సంస్థానంలో క్విట్ ఇండియా ఉద్యమాన్ని నడింపించడానికి మహాత్మా గాంధీ నుంచి స్వామీ రామానంద తీర్థ అనుమతి పొందారు. బొంబాయి నుంచి గాంధీజీ వద్ద వీడ్కోలు తీసు కుని హైదారబాద్ బయలు దేరిన రామానంద తీర్థను నాంపల్లి రైల్వే స్టేషన్‌లోనే పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతో పాటు విమలా బాయి మేల్కొటే, జి.ఎస్.మేల్కొటే, జి.రామాచార్, గంగాధర కృష్ణా వంటి వారిని ప్రభుత్వం అరెస్టు చేసింది.

మహారాష్ట్ర పరిషత్ కార్యదర్శి గోవిందదాస్ షరాఫ్‌ను ఔరంగాబా ద్‌లో డెంటిన్యూగా ప్రభుత్వం నిర్బంధించింది. రెసిడెన్సీ భవనం మీద కాంగ్రెస్ జెండాను ఎగురవేసినందుకు పద్మజానాయుడును అదుపులోకి తీసుకుంది. పౌర స్వతంత్ర పునరుద్ధరణకు, బాధ్యతా యుత ప్రభుత్వం కోసం ప్రజా ఆందోళన నానాటికీ పెరుగుతుండ టాన్ని గమనించిన నిజాం ప్రభుత్వం బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరే షన్‌లో పని చేస్తున్న ప్రొఫెసర్ రిష్‌బ్రూక్ విలియమ్స్‌ను ప్రభుత్వ ప్రచార ప్రతినిధిగా నియమించుకుంది.

### స్టేట్ కాంగ్రెస్‌పై ఆంక్షల తొలగింపు :

క్యాబినెట్ మిషన్ అప్పట్లో భారతదేశానికి వచ్చి అధికారాన్ని భారతీ యుల హస్తగతం చేయడానికి కొన్ని ప్రతిపాదనలను చేసింది. రావి నారాయణ రెడ్డి నాయకత్వం కింద సంస్థానంలోని కమ్యూనిస్టు పార్టీ భూస్వామ్య వ్యతిరేక పోరాటాన్ని మొదలు పెట్టింది. ఇదే తెలంగాణా సాయుధ పోరాటం. ఈ రెండు పరిణామాలు నిజాయం ప్రభుత్వాన్ని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌పై ఆంక్షల్ని తొలగించడానికి కారణమ య్యాయి.

ముందుగా అప్పటి సంస్థాన ప్రభుత్వ కార్యవర్గ అధ్యక్షులుడా ఉన్న ఛటారీ నవాబ్ చర్చల కోసం మందుముల నరసింగరావు, జి.రామాచార్, కాశీనాథ రావు వైద్యాలను 1945, నవంబర్ 24న పిలి పించారు. అప్పుడు కూడా 'కాంగ్రెస్' పదాన్ని తొలగించాలని నైజాం ప్రభుత్వం పట్టు పట్టింది. 1939లో అప్పటి పరిస్థితుల దృష్ట్యా 'కాంగ్రె స్' పదాన్ని తొలగించడానికి సిద్ధపడినప్పటికీ 1945 నాటికి స్టేట్ కాంగ్రెస్ ప్రాబల్యం పెరగటంతో ఆ ప్రతిపాదనకు పూర్తి వ్యతిరేకత వ్యక్తమైంది.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌లోని సభ్యులు నిజాం పట్ల రాజభక్తిని ప్రకటించాలని, ఆ సంస్థలో అధికార పదవులున్న వారిలో ముల్కీలు కానివారు ఉండకూడదని, వెలుపలి ఏ సంస్థకూ అది అనుబంధం కారాదంటూ నిజాం ప్రభుత్వం కొన్ని షరతులు విధించింది. ఇందులో కార్యవర్గంలోకి ముల్కీలను తీసుకుంటూనే, ముల్కీలు కాని వారు సభ్యులుగా ఉండటాన్ని మాత్రం తాము నిరోధించలేమని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు.

1946, మార్చి 16న క్యాబినెట్ మిషన్ భారతదేశంలోకి అడుగు పెట్టింది. బ్రిటీష్ ప్రభుత్వం భారతదేశంలో అధికారాన్ని వదులుకొని వెళ్లేటపుడు సంస్థానాల మీద తమకు గల సర్వ సహాధికార బాధ్యతల్ని అమలు చేయడానికి, ఒడంబడికల బాధ్యతల్ని నిర్వహించడానికి, హైదరాబాద్ సంస్థానం తగిన భద్రతతో భవిష్యత్తును తీర్చదిద్దడానికి వీలు కల్పించేలా భారత్‌పై తగినంత ఒత్తిడి చేయాలని బ్రిటీష్ సర్కా రుకు నిజాం ప్రభుత్వం కోరింది.

ఈ నేపథ్యంలో.. భారతీయ సోషలిస్టు పార్టీ సాధారణ కార్యదర్శి జయప్రకాశ్ నారాయణ్ 1947, మే 7న సికిందరాబాద్ కర్బలా మైదా నంలో ప్రసంగిస్తూ 'నిజాం ప్రభువు హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో చేరేటట్లు ఒత్తిడి చేయాల్సిందిగా ప్రజలకు పిలుపు ఇచ్చారు. దీంతో జయప్రకాశ్ నారాయణ్ పర్యటనపై నిజాం ప్రభుత్వం ఆంక్షలు విధించింది. దీంతో మరుసటి రోజు రఘునాథ్ బాగ్ వద్ద జరిగే సమావేశం నిర్వహణకు విఘాతం కలిగింది. అయితే నిజాం ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర కోపోద్రోకులైన ప్రజలు ఆ సమావే శానికి పెద్ద సంఖ్యలో హాజరు కావడం ద్వారా తమ నిరసనను వ్యక్తప రిచారు. ఈ సమావేశంలో జయప్రకాశ్ నారాయణ్, బూర్గుల రామకృ ష్ణారావు, ఆర్.పి.బేదబ్, రామమూర్తి, వి.బి.రాజు, ఈశ్వరయ్య తదిత రులు పాల్గొన్నారు.

SAKSHI

# వామపక్ష ఉద్యమాలు - రంగా రైతు యాత్ర

ఆంధ్రాలో వామపక్షాల ఆధ్వర్యంలో రైతు – కార్మిక సమ్మెలు, సత్యాగ్రహాలు జరిగాయి. 1938లో చీరాల ఇండియన్ లీఫ్ టొబాకో డెవలప్‌మెంట్ వారు, 1939లో విశాఖపట్నం జిల్లా చిట్టివలస జనపనార మిల్లుపనివారు, 1939లో కాకినాడ – పీచు కార్మికులు జరిపిన సమ్మెలు ప్రధానమైనవి. కాకినాడ సమ్మెకు సి.వి.కె.రావు నాయకత్వం వహించాడు. పశ్చిమ గోదావరి జిల్లా 'కాశీపట్నం' కృష్ణాజిల్లా మునగాలలోనూ రైతులు సత్యాగ్రహాలు చేశా రు. 1938లో ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకూ జరిగిన 'రైతుయాత్ర' ఆచార్య ఎన్.జి.రంగా నాయకత్వంలో జరిగింది. ఈ యాత్ర ఆంధ్రదేశ చరిత్రలోనే కాక, భారతదేశ చరిత్రలో 'రైతు యాత్ర చరిత్ర'గా చిరస్థాయిగా నిలిచిపోయింది. నాటి మద్రాసు కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల కష్టాలను విన్నవించాలనీ, జమీందార్ల నిరంకుశత్వంలో రైతుల బాధలు ఆపాలని ఆ యాత్ర ప్రధాన ఉద్దేశ్యం. ఈ చారిత్రక యాత్రలో ఆనాడు జొన్నలగడ్డ రామలింగయ్య, చుండి జగన్నాథం, చలసాని వాసుదేవరావు, గౌతు లచ్చన్న, పుల్లెల శ్యామసుందరరావు, సి.హెచ్.వి.రావు, కె.యస్.ఎన్.మూర్తి పాల్గొన్నారు. ఐదు వందల గ్రామాల రైతుల నుంచి పదకొండు వందలు పిటిషన్లు ఈ యాత్ర లో సేకరించారు. ఈ కిసాన్ యాత్ర 45 రోజుల పాటు జరిగింది. 1938 ఆగస్టు 27న మద్రాసులో ఆనాటి ముఖ్యమంత్రి సి.రాజగోపాలచారికి అందజేశారు.

1939లో కాంగ్రెస్ మంత్రి వర్గాలు రాజీనామా చేశాయి. ఈ సమయంలో కాంగ్రెస్‌కు, వామపక్షాలకు భేదాభిప్రాయాలు వచ్చాయి. ఎం.ఎస్.రాయ్ అతని అనుచరులు ఫాసిజానికి వ్యతిరేకంగా రెండో ప్రపంచయుద్ధంలో బ్రిటిష్‌ను బలపర్చాలన్నారు. 1940 నూజివీడులో జరిగిన జమీందారు రైతు మహాసభలో టంగుటూరి ప్రకాశం పంతులు అధికారం చేపట్టి జమీందారీ వ్యవస్థను రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమయంలో వామపక్షాలు బాగా పుంజుకున్నాయి. కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో సుందరయ్యకు మంచి పట్టు ఉంది. కాంగ్రెస్ నుంచి చీలిపోయి సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డు బ్లాక్ పార్టీ' పెట్టారు. ఆంధ్రాలో ఆ శాఖకు మద్దూరి అన్నపూర్ణయ్య కార్యదర్శిగా పనిచేశారు. రంగా నాయకత్వంలో కిసాన్ సభ ప్రాచుర్యం పొందింది. ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'స్వతంత్ర భారత్' సత్యాగ్రహం ప్రారంభించాలని రాసింది. 1940 జనవరిలో ఫార్వర్డ్‌బ్లాక్ అధ్యక్షుడుగా సుభాష్ చంద్రబోస్ ఆంధ్రా పర్యటించి, రాజమండ్రి, ఏలూరు పట్టణాలలో సత్యాగ్రహాలు పాటించాలని ఉపన్యసించారు. మరొక వైపు ఆంధ్రరాష్ట్ర రాజకీయ మహాసభ 1940లో ఏలూరులో సమావేశమై, జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించారు. పాలకొల్లు, బెజవాడ, తెనాలి, నెల్లూరులలో హర్తాళ్లు జరిగాయి. 1940లో మార్చి 26, 27న పలాసలో అఖిల భారత కిసాన్ మహాసభ జరిగింది. కిసాన్ సభలో ఉన్న కమ్యూనిస్టులు 'కిసాన్ మజ్‌దూర్ రాజ్‌ను అంగీకరించారు. పలాస సభలో స్వాతంత్ర్య సాధనకై 'కార్మిక ఉద్యమాలు చేపట్టాలని పట్టుబట్టారు. ప్రభుత్వంలో రైతులకు ప్రథమ స్థానం ఉండాలనే తీర్మానాన్ని మాత్రం వ్యతిరేకించారు. అయితే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందలేదు. ఆ సమావేశంలో కార్యవర్గాన్ని చేపట్టాలని అన్ని స్థానాలకు కమ్యూనిస్టులు పోటీచేసి ఓడిపోయారు. ఎన్.జి.రంగా వర్గం నెగ్గింది. ఆ మహాసభల స్ఫూర్తితో గిరిజనులు, రైతులు, అటవీ నిబంధనలు ఉల్లంఘించి, 'మందసా' సంస్థానంలో అటవీ సంపద నాశనం చేశారు. ఆ సందర్భంలో పోలీసు కాల్పుల్లో కొందరు చనిపోవడం జరిగింది. ప్రజలను పోలీసులు తీవ్రంగా హింసించారు. మందస కాల్పుల బాధితుల కోసం గౌతు లచ్చన్న గ్రామాల్లో రక్షణ దళాలు ఏర్పాటు చేశారు. లచ్చన్న కాంగ్రెస్ సంఘానికి నివేదిక సమర్పించారు. ప్రకాశం పంతులు మందసా పర్యటించి, పోలీసు చర్యలను నిరసించారు. ఈ సందర్భంలోనే జిల్లా నాయకుడు పుల్లెల శ్యామసుందరరావు మరణించాడు.

1940లో గాంధీ వ్యక్తిగత శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభించాడు. వినోబాభావే ప్రథమ సత్యాగ్రాహి. ఆంధ్రాలో ఆ ఉద్యమానికి ప్రకాశం ప్రచారం చేశాడు. ఈ ఉద్యమంలో అయ్యదేవర కాళేశ్వరరావు, పట్టాభి, వల్లూరి సుబ్బారావు, మాగంటి బాపినీడు, బులుసు సాంబమూర్తి, ఆత్మకూరి గోవిందాచారి, జి.వెంకటరెడ్డి, శంకరరెడ్డి మొదలైన ప్రముఖులు పాల్గొన్నారు. 1941లో కాంగ్రెస్‌ను విమర్శిస్తూ, మూకుమ్మడి సత్యాగ్రహాలు చేయాలని 'కిసాన్‌సభ' తీర్మానాలు చేసింది. 1941లో చీరాలలో 'జమీన్‌రైతు' మహాసభకు భారతీదేవీ రంగా నాయకత్వం వహించి, సంపూర్ణ స్వాతంత్ర్యానికి రైతు కూలీలంతా త్యాగం చేయాలని, వ్యక్తిగత సత్యాగ్రహం వలన ప్రయోజనం శూన్యమని పేర్కొన్నారు. అనంతపూర్ జిల్లా రైతు సంఘం కూడా మూకుమ్మడి సత్యాగ్రహాలు చేయాలని తీర్మానించారు. ఈ సమయంలో కమ్యూనిస్టులు విద్యార్థులు, కార్మిక వర్గాలలో మంచి పట్టు సాధించారు. అంతవరకు యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న కమ్యూనిస్టులు, జర్మనీ నియంత హిట్లర్ సోవియట్ రష్యాపై దండయాత్ర చేయగానే రష్యాకు అనుకూలంగా అది ప్రజా యుద్ధమని రష్యాకు మద్దతు ప్రకటించారు. అందువలన అంతవరకు నిషేధానికి గురైన కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వ దృష్టిలో చట్టబద్ధమైంది.

1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జైళ్లలో ఉండడం వలన ప్రజాఉద్యమాలన్నీ కమ్యూనిస్టుల వశమయ్యాయి. ఆంధ్రాలో కొన్ని ప్రాంతాలలో ''రాడికల్ డెమోక్రటిక్ పార్టీ'' వెలసింది. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన ఎం.ఎన్.రాయ్ 1940లో రాడికల్ డెమోక్రటిక్ పార్టీని స్థాపించాడు. 1940 డిసెంబర్‌లో బొంబాయిలో జరిగిన ప్రథమ మహాసభకు ఆంధ్రా నుంచి, కోగంటి సుబ్రమణ్యం ఏ.ఎల్.నరసింహారావు పాల్గొన్నారు. 1940లో ఆంధ్రా రాడికల్ డెమోక్రటిక్ పార్టీ ప్రథమ మహాసభ (1940 డిసెంబర్) ఎం.ఎన్.రాయ్ అధ్యక్షతన తెనాలిలో జరిగింది. కోగంటి రాధాకృష్ణ

SAKSHI

మూర్తి సంపాదకత్వంలో 'రాడికల్' అనే తెలుగు వారపత్రిక ప్రచురితమైంది. 1941లో ఫాసిస్ట్ వ్యతిరేక మహాసభ వి.వి.కార్నిక్ అధ్యక్షతన గుంటూరులో జరిగింది. ఈ పార్టీ సభలు ఆంధ్రాలో 1942లో విజయవాడ, 1941లో విశాఖపట్నం, తెనాలి వంటి పట్టణాలలో రాజకీయ పాఠశాలలు నిర్వహించారు. 1941లో 'గుంటూరు రాడికల్ విద్యార్థి యూనియన్' స్థాపించారు. తెనాలి, చీరాల, రేపల్లెలో రాడికల్ విద్యార్థి సంఘాలు స్థాపించారు. ''రాడికల్ స్టూడెంట్'' అనే తెలుగు వారపత్రిక, పి.అచ్యుతరామ్, పి.కృష్ణచౌదరి సంపాదకత్వంలో వెలువడింది. 'ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్'కు అనుబంధంగా ఆంధ్రాలో నెల్లిమర్ల, విశాఖపట్నం మొదలగు చోట్ల కార్మిక సంఘాలు స్థాపించారు. పెమ్మరాజు వెంకటరావు, అబ్బూరి వాణీ కుమార్ ఇందులో ప్రధానపాత్ర వహించారు. జి.నరహరి సంపాదకత్వంలో 'ఆంధ్ర లేబర్' అనే తెలుగు వారపత్రిక వచ్చింది.

1943 నుంచి రైతు కూలీల ఉద్యమాలను కమ్యూనిస్టు పార్టీ బలపరిచింది. 1944లో బెజవాడలో జరిగిన 'అఖిల భారత కిసాన్ సభ' సందర్భంగా కమ్యూనిస్టులు లక్ష మంది ప్రజలను సమీకరించారు. తెనాలి రైతు మహాసభకు 50 వేల మందిని సమీకరించారు. విశాలాంధ్ర కావాలన్న కోర్కెను 1946లో కమ్యూనిస్టులు ప్రచారం చేశారు. ఆంధ్రాలో కమ్యూనిస్టు పార్టీ కార్మికులు, కర్షకుల హక్కుల కోసం పోరాడింది. నిజాం నవాబుకు వ్యతి రేకంగా పోరాడారు. 1948-1949 సంవత్సరాలలో 'పంటికి పన్ను - కంటికి కన్ను' అనే నినాదంతో భూస్వామ్య పోలీసు దౌర్జన్యకాండను ఎదిరించి పోరాటాలు జరిపింది. కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్‌నారాయణ 1947 మే 7న హైదరాబాద్ వచ్చారు. 1946లో అశోక్ మెహతా, ఎన్.జి.గోరేలు హైదరాబాద్‌లో నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ హైదరాబాద్‌లో ప్రసంగించారు. హైదరాబాద్ ఉద్యమ నిర్వాహక సంఘ అధ్యక్షురాలు అరుణా అసఫ్ అలీ హైదరాబాద్ వచ్చి ప్రసంగించారు.

1948లో నిజాం నవాబుపై భారత ప్రభుత్వం పోలీస్ చర్య చేపట్టింది. పోలీస్ చర్య అనంతరం కమ్యూనిస్ట్‌లు తెలంగాణాలో 1951 వరకు ఉద్యమాలు నడిపారు. 1952 మొట్టమొదటి జనరల్ ఎన్నికల్లో 14 సీట్లు గెలుచుకున్నారు.

1953లో ఆంధ్రరాష్ట్రం కర్నూలు రాజధానిగా ఏర్పడింది. ప్రకాశం పంతులు ముఖ్యమంత్రి, సి.ఎం.త్రివేదీ గవర్నర్‌గా వచ్చారు. అయితే ప్రకాశం పంతులు ప్రభుత్వం ఒకటిన్నర సంవత్సరం కాలం మాత్రమే అధికారంలో కొనసాగింది. తర్వాత 6 నెలల పాటు అధ్యక్షత పరిపాలన సాగింది. 1955లో బెజవాడ గోపాలరెడ్డి నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పడింది. ఆ ఎన్నికల్లో కమ్యూనిస్టులు ఓడిపోయారు. తమ పూర్వ ప్రతిష్టను కోల్పోయారు.

1956 విశాలాంధ్ర ఉద్యమం కాలంలో కమ్యూనిస్టులు తెలంగాణాలో బలమైన శక్తిగా ఎదిగారు. 1964 నాటికి సిద్ధాంతాల విభేదాల ఫలితంగా కమ్యూనిస్ట్ పార్టీ దేశవ్యాప్తంగా రెండుగా చీలిపోయింది. సి.పి.ఐ.కు చంద్ర రాజేశ్వరరావు, సి.పి.ఎం.కు పుచ్చలపల్లి సుందరయ్య నాయకులయ్యారు.

**1. ప్రప్రథమ 'అఖిల భారత కిసాన్ సభ' ఏ సంవత్సరంలో జరిగింది?**

ఎ) 1934 బి) 1935 సి) 1936 డి) 1937

సమాధానం: సి

**2. ఆంధ్రాలో కమ్యూనిస్ట్ పార్టీ అధికారికంగా ఏ సంవత్సరంలో ప్రారంభించారు?**

ఎ) 1934 బి) 1935 సి) 1938 డి) 1939

సమాధానం: ఎ

**3. ఆంధ్రాలో 'కమ్యూనిస్ట్ పార్టీ పితామహుడు'గా ఈయనను పేర్కొంటారు?**

ఎ) చంద్రరాజేశ్వరరావు బి) పుచ్చలపల్లి సుందరయ్య

సి) తరిమెల నాగిరెడ్డి డి) బసవపున్నయ్య

సమాధానం: బి

**4. 'కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్' నాయకత్వానికి ఎన్నికైన మొట్టమొదటి భారతీయుడెవరు?**

ఎ) పి.సి.జోషి బి) చంద్రరాజేశ్వరరావు

సి) ఎం.ఎన్.రాయ్ డి) పుచ్చలపల్లి సుందరయ్య

సమాధానం: సి

**5. కామ్రేడ్స్ అసోసియేషన్ ఏ సంవత్సరంలో ఏర్పడింది?**

ఎ) 1927 బి) 1929 సి) 1934 డి) 1940

సమాధానం: డి

**6. 'నేటిరష్యా' అనే గ్రంథ రచయిత ఎవరు?**

ఎ) దేవులపల్లి వెంకటేశ్వరరావు బి) నార్ల వెంకటేశ్వరరావు

సి) ఎన్.జి.రంగా డి) ఆళ్వార్ స్వామి

సమాధానం: బి

**7. మాక్సింగోర్కి నవల 'మదర్'ను తెలుగులోకి ఎవరు అనువదించారు?**

ఎ) గోపీచంద్ బి) బుచ్చిబాబు

సి) క్రొవ్విడి లింగరాజు డి) తాపీ ధర్మారావు

సమాధానం: సి

**8. బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించిన 'విప్లవ వీరులు' అనే గ్రంథాన్ని ఎవరు రచించారు?**

ఎ) ప్రేమ్‌చంద్ బి) ముల్క్‌రాజ్ ఆనంద్

సి) గద్దె లింగయ్య డి) తాపీ ధర్మారావు

సమాధానం: సి

**9. 1936లో 'జనవాణి' పత్రిక ఎవరి సంపాదకత్వంలో వెలువడింది?**

ఎ) నార్ల వెంకటేశ్వరరావు బి) తాపీ ధర్మారావు

సి) గోపీచంద్ డి) ఖాసా సుబ్బారావు

సమాధానం: బి

**10.1938లో ఇచ్ఛాపురం నుంచి మద్రాస్ వరకూ 45 రోజులపాటు రైతు యాత్ర సాగింది. దీనికి నాయకత్వం ఎవరు వహించారు?**

ఎ) గౌతులచ్చన్న బి) తెన్నేటి విశ్వనాథం

సి) మద్దూరి అన్నపూర్ణయ్య డి) ఆచార్య ఎన్.జి.రంగా

సమాధానం: డి

SAKSHI

**11.1934లో ఎన్.జి.రంగా మొదటిసారిగా 'రాజకీయ పాఠశాలను' ఎక్కడ నిర్వహించారు?**

ఎ) గుంటూరు బి) నిడుబ్రోలు

సి) చీరాల డి) తెనాలి

సమాధానం: బి

**12.సుభాష్‌చంద్రబోస్ స్థాపించిన 'ఫార్వర్డుబ్లాక్' పార్టీ ఆంధ్రశాఖకు కార్యదర్శిగా ఈ కింది వాటిలో ఒకరు పనిచేశారు?**

ఎ) మద్దూరి అన్నపూర్ణయ్య బి) ఎన్.జి.రంగా

సి) వెల్దుర్తి మాణిక్యాలరావు డి) స్వామీ రామానందతీర్థ

సమాధానం: ఎ

**13.'అఖిల భారత కిసాన్ సభ' 1940లో ఆంధ్రాలో ఎక్కడ జరిగింది?**

ఎ) మందసా బి) పలాస

సి) కటక్ డి) విశాఖపట్నం

సమాధానం: బి

**14.'గుంటూరు రాడికల్ విద్యార్థి యూనియన్' ఏ సంవత్సరంలో స్థాపించారు?**

ఎ) 1940 బి) 1941 సి) 1950 డి) 1952

సమాధానం: బి

**15.'ఆంధ్రలేబర్' అనే తెలుగువారపత్రిక ఎవరి సంపాదకత్వంలో వెలువడింది?**

ఎ) జి.నరహరి బి) పి. కృష్ణచౌదరి

సి) కోగంటి రాధాకృష్ణమూర్తి డి) పి.అచ్యుతరామ్

సమాధానం: ఎ

**16.మద్రాసు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని ఎప్పుడు నిషేధించింది?**

ఎ) 1944 బి) 1940 సి) 1936 డి) 1938

సమాధానం: బి

SAKSHI